

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

03 జనవరి 2026 పేజీలు : 08 శనివారం


- నూతన సంవత్సరాన్ని సేవా కార్యక్రమంతో ప్రారంభించడం ఆనందంగా ఉంది
- టిపి గూడూరు మండలం ముంగలదొరువు గ్రామంలో వీపీఆర్ అమృత ధార ప్లాంట్‌ను ప్రారంభించిన ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 1050 మందికి ట్రై సైకిల్స్ అందజేత
- సర్వేపల్లిలో కూడా వీపీఆర్ నేత్ర సేవలు ప్రారంభిస్తాం
- కష్టపడి పని చేసే నాయకుల్ని ప్రోత్సహించాలి
- కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతన్నలకు భరోసా
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో నెల్లూరులోకి కలువాయి, సైదాపురం, రాపూరు, గూడూరులోని 3 మండలాలు






# ప్రజా సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుంది

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయడం తనకు సంతృప్తిని ఇస్తుందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సర్వేపల్లి నియోజకవర్గం టిపి గూడూరు మండలం ముంగలదొరువు గ్రామంలో వీపీఆర్ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్‌ను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ, టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్రలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రాజముద్రతో నూతనంగా తీసుకువచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలను ఆయా రైతులకు అందజేశారు. తొలుత గ్రామానికి వచ్చిన నేతలకు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 2026 నూతన సంవత్సరాన్ని సేవా కార్యక్రమాలతో మొదలు



పెడుతుండటం మరింత ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ఈ వారంలో 19 వాటర్ ప్లాంట్స్ ప్రారంభి స్తామన్నారు. ఈ ప్రారంభోత్సవాలు వీపీఆర్ ఫౌండేషన్ సమర్థతకు, సేవా రూపానికి నిదర్శనమని చెప్పారు. ప్రజలకు ఇలా సేవ చేసే అదృష్టం ఇచ్చిన ఆ భగవంతుడికి, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. సర్వేపల్లిలో ఇప్పటి వరకు 8 ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో సర్పంచి కవిత ఎమోషనల్ అవడంపై ఎంపీ స్పందించారు. గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఇలాంటివారు మళ్లీ ఎన్నిక కావాలని ఆయన ఆకాంక్షించారు. కలువాయి, సైదాపురం, రాపూరు మండలాలను, గూడూరు నియోజకవర్గంలోని మూ మండలాలను నెల్లూరు జిల్లాలో కొనసాగించడంపై -మిగతా 2లో

# పోలీసు దౌర్జన్యాలను సహించం

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

వైసీపీ కార్యకర్త బెల్లంకొండ గురువయ్య పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు సహించేది లేదని వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలం మండలం, ఇడిమేపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త బెల్లంకొండ గురువయ్యను వెంకటాచలం పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి, వెంకటాచలం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బూతులు తిట్టడం, కొట్టడంతో పాటు, చిత్రహింసలకు గురిచేయడంతో, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడి, పెన్నా హాస్పిటల్‌లో ప్రాణాపాయస్థితిలో ఉన్న గురువయ్యను శుక్రవారం పరామర్శించారు. అనంతరం



ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి పాలనలో పోలీసులు బరితెగించి, అధికార పార్టీ నాయకులకు సలాం కొడుతూ, వాళ్ల దగ్గర గులాంగిరి చేస్తూ, ప్రతిపక్షానికి చెందిన వ్యక్తులను హింసించడం క్షమించరాని నేరమన్నారు. వెంకటాచలం సీఐ సుబ్బారావు అధికార పార్టీ నాయకులకు కొమ్ము కాస్తూ, వారి అడుగులకు మడుగులు -మిగతా 2లో

పిల్లల భవిష్యత్తే లక్ష్యంగా..

# విద్యా సామగ్రి పంపిణీ

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల 2లో



## నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు కొడవలూరు మండలం రాజుపాలెంలో శుక్రవారం పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు నుండి ప్రారంభించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ గుర్తుతో ముద్రించబడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత పట్టాదారు పాసు పుస్తకాల స్థానంలో కొత్త పుస్తకాలు రైతులుకు అందచేయాలని సిబ్బందికి సూచించారు. రైతుల వద్ద నుండి విధిగా పాత పుస్తకాలను తీసుకొని వాటి స్థానంలో కొత్తవి అందజేయాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో పలువురు రైతులు లేవనెత్తిన రెవెన్యూ సమస్యలను సావదానంగా విని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల రెవిన్యూ అధికారి సుస్మితా రెడ్డి, కార్యాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తే లక్ష్యంగా విద్యా సామగ్రి పంపిణీ

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శుక్రవారం తెలిపారు. జనవరి 1న నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ.. జిల్లా కలెక్టర్‌కు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు అందించిన విద్యాసామగ్రిని పేద విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు. పిల్లల భవిష్యత్తే లక్ష్యంగా విద్యార్థుల విద్యాభివృద్ధి, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ.. జిల్లాలోని పిల్లలకు నిఘంటువులు, నోట్ పుస్తకాలు తదితర విద్యా సామగ్రి, పండ్లు, స్వీట్లు.. పంపిణీ చేశారు. ఈ క్రమంలో జనవరి 1వ తేదీన నగరంలోని ఆర్‌కె నగర్‌లో గల జనహిత - వాత్సల్య అనాధాశ్రమంలో చదువుతున్న విద్యార్థులకు 250 విద్యాసామాగ్రి, స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. అలాగే శుక్రవారం కావలిలో గల ఎస్‌సి బాలికల హాస్టల్ విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు.

### కలెక్టర్ పంపిణీ చేసిన విద్యా సామాగ్రి, ఆహార పదార్థాలు :

లాంగ్‌నోట్ పుస్తకాలు-834, షార్ట్ నోట్ పుస్తకాలు-368, పరీక్ష ప్యాడ్లు -138, పెన్సిళ్లు -180, పెన్లు -795, పెన్-పెన్సిల్ కాంబో బాక్సులు -40 ప్యాకెట్లు, కలర్ క్రేయాన్లు -10 ప్యాకెట్లు, నిఘంటువులు - 262, అట్లాస్‌లు - 9, ఇంగ్లీష్ వ్యాకరణ పుస్తకాలు - 4, వాల్మీకి రామాయణం పుస్తకాలు -7.. వీటితో పాటు ఆపిల్స్ - 90, నారింజలు - 130, స్వీట్లు - 4 కిలోలు, కేక్ - 1 కిలో.. ఆహార పదార్థాలను కలెక్టర్ పంపిణీ చేసిన వాటిల్లో ఉన్నాయి. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి చదువుకు అవసరమైన పుస్తకాలు, లేఖన సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యా ప్రగతికి తోడ్పాటు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# పోలీసు దౌర్జన్యాలను సహించం

*(మొదటి పేజీ తరువాయి)*

వత్తుతూ.. అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను నిత్యం వేధింపులకు గురి చేస్తున్నాడన్నారు. బెల్లంకొండ గురవయ్య ఆత్మహత్యకు పాల్పడి, ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడాన్ని చూస్తుంటే, సంబంధిత పోలీసులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, చర్యలు చేపట్టాలని ఎస్పీని కోరుతున్నామన్నారు. బెల్లంకొండ గురువయ్యను వెంకటాచలం సీఐ సుబ్బారావు కొట్టడంతో పాటు, తీవ్ర పదజాలంతో బూతులు తిట్టడంతో సహించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని, బెల్లంకొండ గురువయ్య ఆత్మహత్యయత్నంతో తల్లడిల్లిపోతూ, ఆవేదన చెందుతున్న కుటుంబ సభ్యులను చూస్తుంటే మనసు చలించిపోతుందన్నారు. పోలీసులు అధికార పార్టీ నాయకులను సంతృప్తి పరిచేందుకు ప్రతిపక్ష పార్టీలకు చెందిన వ్యక్తులపై దాడులు చేయడం, అవమానపరచడం ఆనవాయితీగా మారిపోయిందన్నారు. మీడియా ముందు మాట్లాడినా.. ప్రభుత్వాన్ని, అధికార పార్టీని ప్రశ్నించినా.. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి, దారుణంగా హింసించడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికే వెంకటాచలం సీఐ సుబ్బారావు అవినీతి అక్రమాలపై కృష్ణకాంత్ ఎస్పీగా ఉన్నప్పుడు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా, అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరించిన కృష్ణకాంత్ ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. వెంకటాచలం సీఐ సుబ్బారావుపై ఇప్పటికే పలు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఎస్పీ విచారణ చేపట్టి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పోలీసులు శాంతి భద్రతలను కాపాడడంలో, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో శాంతి భద్రతలు అదుపు తప్పాయన్నారు. పోలీసు యంత్రాంగం శాంతి భద్రతలపై దృష్టి పెట్టకుండా, ప్రతిపక్షాల వారి ఫ్లెక్సీలు తొలగించడం, అధికార పార్టీ నాయకుల ఫ్లెక్సీలు కట్టడమే తమకు ముఖ్యం అన్నట్లుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. బెల్లంకొండ గురువయ్య కుటుంబానికి అండగా నిలవడంతో పాటు, వేధించిన సీఐ సుబ్బారావు, తదితరులపై విచారణ చేపట్టి తక్షణ చర్యలు తీసుకోని నేపథ్యంలో, న్యాయస్థానాన్ని ఆశ్రయించైనా నిందితులైన పోలీసు అధికారులను గుర్తించి తగు చర్యలు తీసుకునే విధంగా న్యాయపోరాటం చేస్తామన్నారు. పోలీసులు ఇదే పంథాను కొనసాగిస్తే, ప్రజలందరూ ఏకమై, పోలీస్ స్టేషన్లను



ముట్టడించే పరిస్థితి ఏర్పడితే, జరగబోవు సంఘటనలకు పోలీస్ శాఖ బాధ్యత వహించాల్సిందే అన్నారు. జిల్లా ఎస్పీ చొరవ తీసుకొని అడ్డగోలుగా వ్యవహరిస్తూ, విచ్చలవిడిగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు లాంటి వారి మీద విచారణ జరిపించి, చర్యలు చేపట్టకపోతే ప్రజల్లో పోలీస్ శాఖ పట్ల ఉన్న నమ్మకం మసకబారుతుందన్నారు. జిల్లాలో ఎక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అన్యాయం జరిగినా.. అండగా నిలిచి, అన్ని విధాలా ఆదుకోవడంతో పాటు, ఏస్థాయి అధికారినైనా నిలదీస్తామని, ప్రజల ముందు దోషులుగా నిలబెట్టుతాం తప్ప, ఉపేక్షించే పరిస్థితి లేదని కాకాణి పేర్కొన్నారు.

# ప్రజా సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుంది

*(మొదటి పేజీ తరువాయి)*

సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఈ సందర్భంగా ఆయన స్పందించి వీటిని కొనసాగించేలా చేశారన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లావ్యాప్తంగా 1050 మంది దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిల్స్ అందజేశామన్నారు. ఇప్పుడు వీపీఆర్ నేత్ర కార్యక్రమం ద్వారా గ్రామీణలకు కంటి పరీక్షలు చేయిస్తున్నామని ఉదయగిరి, వరికుంటపాడు మండలాల్లో దాదాపు 10 వేల మంది పరీక్షలు చేయగా 6 వేల మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశామన్నారు. సర్వేపల్లిలో కూడా సేవలందిస్తామన్నారు. తాను గతంలో వైసీపీలో ఉండి తప్పు చేశానని, ఈరోజు ఆ దేవుడి దయవల్ల టీడీపీలోకి చేరనన్నారు. మంచి మనస్తత్వం ఉన్న నాయకుల ఆధ్వర్యంలో పని చేయడం ఆనందంగా ఉందని చెప్పారు. నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా అనుభవం ఉన్న బీద రవిచంద్ర అందరిని కలుపుకొని వెళుతున్నారని, ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ ముందుకు సాగుతున్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వంటి అనుభవం ఉన్న ఎమ్మెల్యే ఉండడం ప్రజల అదృష్టమని, అన్ని విధాల అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. వంశీధర్‌రెడ్డి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడుగా మంచి ప్రతిభ చూపుతున్నారని ప్రశంసించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పని చేస్తుండడం తమకు గర్వకారణమని వెల్లడించారు.

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమృత ధార వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడమే కాకుండా



నిర్వహణ చేపట్టడం గొప్ప విషయమన్నారు. వీపీఆర్ నేత్ర ద్వారా కంటి అద్దాలు అందజేస్తున్నారని స్పష్టం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి వ్యక్తిగా అరుదుగా ఉంటారని చెప్పారు. వీపీఆర్ సహాయ సహకారాలతో సైదాపురం, రాపూరు, కలువాయి, గూడూరులోని మూడు మండలాలు నెల్లూరులో కొనసాగుతునాయన్నారు. నెల్లూరు జిల్లాలో గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. తమ ఆధ్వర్యంలో 3 వేల మంది గిరిజనులకు ఆధార్ కార్డులు ఇప్పించామని, గిరిజనుల అభివృద్ధికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఫోటోతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చిందని, రైతుల భూమిని తన భూములుగా ఫోటో వేయించుకోవడం దారుణం అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సీఎం చంద్రబాబు సరి చేస్తూ.. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నారని స్పష్టం చేశారు. రైతుల నోర్లు కొడతామంటే కుదరదని చెప్పారు.

ఎమ్మెల్సీ, టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర మాట్లాడుతూ.. విద్య, వైద్యం, వాటర్ ప్లాంట్, ట్రై సైకిల్స్ ఏర్పాటుతో పేదల అభ్యున్నతికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రస్తుతం ఉదయగిరిలో నిర్వహిస్తున్న వీపీఆర్ నేత్ర సేవలను ఉమ్మడి నెల్లూరు జిల్లావ్యాప్తంగా నిర్వహించేందుకు విపిఆర్ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మంచి పాలనందుతోందని అన్నారు.



కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, నెల్లూరు రీజియన్ ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, ఏపీ ఇన్లాండ్ వాటర్‌వేస్ అథారిటీ చైర్మన్ జెడ్.శివప్రసాద్ జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సురేష్, సర్పంచ్ కవిత, టిడిపి నాయకులు కేతన్ రెడ్డి వినోద్ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరిరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ప్రారంభోత్సవం

## మానవ తప్పిదాల వలనే రోడ్డు ప్రమాదాలు : డీఎస్పీ శ్రీధర్

**కావలి, మేజర్‌న్యూస్ :** మానవ తప్పిదాల వలనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అందువలన వాహనం నడిపే సమయంలో దృడమైన, ప్రశాంతమైన మానసిక స్థితి కలిగి ఉండాలని, తద్వారా రహదారి ప్రమాదాలు కలుగకుండా జాగ్రత్త వహించాలని సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి.శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం ఏపీఎస్ ఆర్టీసీ కావలి డిపో గ్యారేజ్‌లో 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను డియస్పి పి.శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఆర్టీసీలో డ్రైవర్లకు తరచూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం వలన ప్రమాదాలు తక్కువ అని అన్నారు. ఇంటి సమస్యలు, ఇంటిలోనే వదిలి వేయాలని, బస్సు నడిపే సమయంలో డ్రైవింగ్ పైనే దృష్టి సారించాలని అన్నారు. ప్రతీ డ్రైవర్ 30 నిముషాలు ధ్యానం చేయాలని, అందువలన మానసిక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ పి.మురళీధర్ మాట్లాడుతూ.. బస్సు నడిపే సమయంలో తన చేతిలో మరో యాభైకి పైగా ప్రాణాలు ఉన్నాయని ఆలోచించాలని అన్నారు. ఎదుటివారి తప్పు వలన కూడా ప్రమాదం జరుగవచ్చనే అప్రమత్తత కూడా అవసరమని అన్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.సుందరరావు మాట్లాడుతూ..



బస్సు నడిపే సమయంలో సెల్ ఫోన్లో మాట్లాడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ డి. ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రమాద రహిత డ్రైవింగ్ కొరకు డ్రైవర్లకు తరచూ శిక్షణ, కౌన్సిలింగ్ ఇస్తున్నామని అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని నెల రోజుల పాటు నిర్వహించబోయే కార్యక్రమాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లక్ష్మిబాయి, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఎం.కల్పన, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) బి.మల్లికార్జున మాట్లాడారు. అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

# నాడు విడివడి.. నేడు కలివిడి

## కొత్త సంవత్సరంలో కలిసి పోయిన టీడీపీ వర్గాలా? ఇది ఎంతవరకు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గంలో కొన్ని నెలలుగా తెలుగు దేశం పార్టీలో నెలకొన్న అనిశ్చితి, వర్గ విభేదాలు, వర్గ రాజకీయలకు కొత్త సంవత్సరంలో చెల్లు చీటి పడినట్లేనా.. ఎమ్మెల్సీ బీద వర్సెస్ ఎమ్మెల్యే కావ్య వయా మలేపాటి కుటుంబంగా అవతరించిన వర్గ పోరు నూతన సంవత్సరం సాక్షిగా సమసి పోయి. దారిలో పడినట్టు పరిస్థితులు ఉన్నాయి. ఎమ్మెల్సి బీద జిల్లా టీడీపీ అధ్యక్షుడు కావడం, ఆయన్ని హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కావ్య కలవడం జరిగిపోయాయి. దిగువ స్థాయిలోను సివిల్ సప్లై స్టేట్ డైరెక్టర్ మలిశెట్టి ఎమ్మెల్యే కృష్ణారెడ్డిని వారి కార్యాలయంలో కలవడం, కొద్దీ సేపటికి ఏఎంసీ చైర్ పర్సన్ అలైఖ్య కూడా అదే దారిలో ఎమ్మెల్యేను వారి కార్యాలయంలో కలిసి ఓ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొనడం జరిగింది. దీనితో కొన్ని నెలలుగా ఎడమోహం.. పెడమోహం.. అన్నట్టుగా ఉన్న నాయకులు కలిసిపోయినట్టే అన్న భావన వ్యక్తమౌతోందా.. దీంతో ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలు ఊపిరి పీల్చుకోగా దిగువ శ్రేణి కార్యకర్తల్లోనూ జరుగుతున్న పరిణామాలతో హర్షం వ్యక్తం ఔతోంది. అయితే ఇది కొత్త సంవత్సర సంభరాలవరకేనా.. అన్న అనుమానాలు లేకపోలేదు. త్వరలో స్థానిక సంస్థల పోరుకు తెర లేయనుండగా ఐక్యతా రాగంపై రానున్న రోజుల్లో మరింత స్పష్టత రానుంది. ఏది ఏమైనాప్పటికీ కావలి నియోజకవర్గంలో అంతర్గత రాజకీయ పోరు రోజురోజుకీ పెరిగి ఎంతవరకు దారితీస్తాయో తెలియదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నక్ష సర్వే కార్యక్రమానికి సహకరించండి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** భారత ప్రభుత్వం, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలోని భూముల వనరుల విభాగం ద్వారా, నగర ప్రాంతాలలో భూముల సర్వేను ఆధునికంగా, సాంకేతికంగా డిజిటల్ విధానంలో నిర్వహించడానికి నక్ష పేరుతో ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ప్రజల స్థిరాస్తులకు ఎంతో ప్రయోజనం చేకూర్చే నక్ష సర్వే నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ వైఓ నందన్ కోరారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు శుక్రవారం ఈ మేరకు ఒక వీడియో ప్రకటన ద్వారా కమిషనర్ మాట్లాడారు. నక్ష సర్వే నిర్వహణ ద్వారా పట్టణ ప్రణాళిక, అభివృద్ధి, మౌలిక సదుపాయాల నిర్భయాలకు తోడ్పాటును అందించి పౌరుల ఆస్తి రికార్డులు, పన్నులలో పారదర్శకత, సమర్థతలను కలిగివుంటుందని వివరించారు. ఇప్పటికే కుప్పం, ఒంగోలు, అనంతపురం మున్సిపాలిటీలలో నక్షా సర్వే ప్రాజెక్టు



చివరి దశకు చేరుకుందని, నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 135 చదరపు కిలోమీటర్ల మేరకు ఉన్న విస్తీర్ణంలో సర్వే జరుగుతోందని తెలిపారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన నక్ష సర్వే నిర్వహణ ద్వారా నగర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ భూములు, ప్రభుత్వ భవనాలు, దేవస్థానాలు, ప్రధాన మార్గాలు, మేజర్ కాలువలు అన్నింటిని నక్ష ప్రాజెక్టు ద్వారా మ్యాపింగ్ చేయనున్నామని కమిషనర్ తెలిపారు. నక్ష సర్వే బృందం సర్వే చేసే సమయంలో ప్రజలు తమ ఆస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను అందజేసి, ఆస్తికి సంబంధించిన హద్దులు, ఇతర వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందగలరని కమిషనర్ సూచించారు. సర్వే పూర్తయిన తర్వాత ఆస్తులకు సంబంధించిన యాజమాన్యపు హక్కు పత్రాలను కూడా నక్ష ప్రాజెక్టు ద్వారా యజమానులకు అందించనున్నామని కమిషనర్ వివరించారు.

## కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడులు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ముదిగేడు గ్రామ పొలాలలో రహస్యంగా నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరంపై శుక్రవారం సాయంత్రం పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. కోడి పందాలు ఆడుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రెండు కోడిపుంజులు, 3వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పొదలకూరు ఎస్ఐ మహమ్మద్ హనీఫ్ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది రసూల్, రవితేజ పాల్గొన్నారు.



## ఏపిఎల్ క్రికెట్ పోటీలకు నమోదు చేసుకోవాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా యువతకు క్రికెట్ పోటీలను నిర్వహించనున్నామని ఏపిఎల్ క్రికెట్‌పోటీల నిర్వాహకులు తెలిపారు. యువత పండుగల సందర్భంగా చెడువ్యసనాల వైపు దృష్టి సారించకుండేలా స్థానిక అరుంధతీయపాళెం ఏపిఎల్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించనున్నామన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 9వ తేదీలోగా 8885455581, 8885440880 నెంబర్లద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. పోటీలు ఈనెల 10వ తేదీ ప్రారంభించి 17వతేదీ వరకు నిర్వహిస్తామని, విన్నర్స్‌కు 25వేలు, రన్నర్స్‌కు 20వేల రూపాయలు బహుమతి అందజేస్తామని వారు పేర్కొన్నారు. ఈపోటీలను స్తానిక డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి ప్రాంగణంలో నిర్వహిస్తామని వారు తెలిపారు.

## ప్రేమ పేరుతో గర్భవతిని చేసిన యువకుడు

**● పోలీసులకు పిర్యాదు**

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆ యువతి, యువకుడు ఏడాదిగా ప్రేమించుకుంటున్నారు. యువకుడు పెళ్లి చేసుకుంటానని యువతిని నమ్మించి శారీకంగా అనుభవించి గరవేతిని చేసి మోసం చేసిన సంఘటన సీతారామపురం మండలం బసినేనిపల్లి ఏస్సీ కాలనీలో వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఏసీ కాలనీకి చెందిన ఓ యువతి ఇంటర్మీడియట్ చదివి ఇంటి వద్దే ఉంటోంది. చదువుకునే సమయంలో ఉదయగిరి మండలం బోడబండ ఎస్సీ కాలనీకి చెందిన అఖిల్‌తో పరిచయం ఏర్పడింది. వారి పరిచయం ప్రేమగా మారి ఏడాదిగా ప్రేమించుకుంటున్నారు. ఈ తరుణంలో అఖిల్ యువతికి పెళ్లి చేసుకొంటానని మాయమాటలు చెప్పి నమ్మించి శారీరంగా అనుభవించి గర్భవతిని చేశాడు. గురువారం యువతికి కడుపు నొప్పిగా ఉండడంతో తల్లి దండ్రులు ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. అక్కడి వైద్యులు చికిత్స అందిస్తుండగా యువతికి అబార్షన్ అయినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వైద్యశాలకు చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆర్లపడియ పంచాయతీ పప్పులవారిపల్లిలో శుక్రవారం గ్రామసభ నిర్వహించి తహసీల్దారు ఎల్.రామ్మోహన్, టీడీపీ మండల కన్వీనర్ బయ్యన్నలు రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ.. రీ సర్వేలో భాగంగా మొదటి విడత భూములు సర్వే పూర్తి చేసుకున్న గ్రామాల్లో ప్రభుత్వం విడుదల చేసిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామానికి 148 పాసుపుస కాలు మంజూరు కాగావాటిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. సమగ్ర పాసుపుస్తకాలను రైతులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చెన్నకృష్ణయ్య, టీడీపీ నాయకులు కృష్ణారెడ్డి, మాల్యాద్రి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మతల్లి ఆలయంలో చోరీ

**▶ 8 గ్రాముల బంగారం తాళి బొట్టు అపహరణ**



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండాయపాళెం పంచాయతీ వెంకట్రావుపల్లి గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న గంగమ్మతల్లి ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకొంది. వివరాల మేరకు.. గ్రామానికి చెందిన గంగయ్య శుక్రవారం ఉదయాన్నే ఆలయం వద్దకు వెళ్లాడు. ఆలయ ప్రధాన ద్వారం గ్రిల్, గర్భగుడి తాళాలు ధ్వంసం చేసి ఉండటాన్ని గుర్తించాడు. చోరీ జరిగిందని నిర్ధారించుకుని గ్రామస్తులకు సమాచారం అందిచడంతో వారంతా అక్కడికి చేర కున్నారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని పరిశీలించగా మెడలో ఉన్న ఎనిమిది గ్రామాల బంగారు తాళిబొట్టు కనిపించకపోవడంతో చోరీకి గురైనట్లు గుర్తించి ఉదయగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ అల శ్రీను తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించారు. అనంతరం క్లూస్ టీం సైతం వేలిముద్రలను సేకరించింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎంపీ, ఎమ్మెల్యే అనే ఐదు అక్షరాలు

# ప్రజాసేవకే అంకితం

- 2017లో వీపీఆర్ అమృత ధార పేరిట ఉదయగిరి ప్రాంతంలో తొలి ఆర్ఓ ప్రాంభించాం
- జిల్లా వ్యాప్తంగా 190 వాటర్ ప్లాంట్లు పెట్టి ప్రజల దాహార్తి తీరుస్తునాం
- వీపీఆర్ నేత్ర ద్వారా వరికుంటపాడు, ఉదయగిరి మండలాలలో దృష్టి లోపం ఉన్న 7 వేల మందికి కంటి అద్దాలు ఇచ్చాం
- వీపీఆర్ నేత్ర సెకండ్ ఫేస్ కోవూరు నియోజకవర్గం నుంచి ప్రారంభిస్తాం
- నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా 11 వందల మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ళు అందచేశాం
- అనుభవజ్ఞులైన బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి నాయకత్వంలో టిడిపి బలోపేతం అవుతుంది
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇళ్ల వద్దకే చేరుస్తామన్న ఎన్నికల నాటి హామి ఆచరణలో అమలు చేస్తున్నాం
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**అనంతపురం అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

ప్రజాసేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా టిడిపి అధ్యక్షులు బీద రవిచంద్రలతో కలిసి విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపి వేమిరెడ్డికి స్థానిక టిడిపి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. బాణాసంచా కాలుస్తూ మేళ తాళాలతో ఉరేగింపుగా ఎదిరేగి ఆహ్వానం పలికారు. వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా టిడిపి అధ్యక్షులు బీద రవిచంద్రలతో కలిసి ఆయన రైతులకు పట్టాదార్ పాస్ బుక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తన ఎంపీ పదవికున్న రెండు అక్షరాలు, ఎమ్మెల్యేగా తన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పదవికి వున్న మూడు అక్షరాలు కలిపి ఎంపి, ఎమ్మెల్యే అనే అయిదు అక్షరాలు ప్రజాసేవకే అంకితమన్నారు. సమాజ సేవ కోసమే వీపీ ఆర్ ఫౌండేషన్ స్థాపించామన్నారు. 2017లో వీపీఆర్ అమృత ధార పేరిట ఉదయగిరి ప్రాంతంలో తొలి ఆర్ఓ ప్రాంభించామని, జిల్లా వ్యాప్తంగా 190 వాటర్ ప్లాంట్లు పెట్టి ప్రజల దాహార్తి తీరుస్తున్నామన్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలున్న ప్రత్యేక బస్సు సుశిక్షితులైన కంటి వైద్యుల బృందంతో ఉదయగిరి ప్రాంతంలోని వరికుంటపాడు మండలంలో వీపీఆర్ నేత్ర అనే కంటి వైద్యానికి సంబంధించిన ప్రజాహిత కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కంటి సమస్యలు ఉన్న వారిని డాక్టర్లు పరీక్షించి దృష్టి లోపం ఉంటే అక్కడికక్కడే కంటి అద్దాలు తయారు చేసే వ్యవస్థ బస్సులో ఉందన్నారు. వీపీఆర్ నేత్ర ద్వారా వరికుంటపాడు, ఉదయగిరి మండలా లలో గ్రామ గ్రామాలకు వెళ్లి 12 వేలకు పైగా దృష్టి లోపం ఉన్న వారిని పరీక్షించి 7 వేల మందికి కంటి అద్దాలు ఇచ్చామన్నారు. వీపీఆర్ నేత్రకు సంబంధించి మరో బస్సు రెడీ అవుతుందని, మరో రెండు నెలల్లో వీపీఆర్ నేత్ర సెకండ్ ఫేస్ కోవూరు నియోజకవర్గంలోని రామతీర్థం నుంచే ప్రారంభిస్తామన్నారు. దివ్యాంగుల విన్నపం మేరకే ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్టు ఎంపీ వేమిరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో వీపీఆర్ ఫౌండే షన్ ద్వారా 11 వందల మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ళు అందచేశామన్నారు. చిన్న చిన్న వ్యాపా రాలు చేసుకునేందుకు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు ఉపయోగ పడుతున్నాయన్నారు. అనుభవజ్ఞులైన బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి నాయకత్వంలో టిడిపి బలోపేతం అవుతుందని, నాయకుల మధ్య చిన్న చిన్న విభేదాలుంటే పరిష్కరించుకొని అందరు ఐకమత్యంగా ఉండాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, విడవలూరు టిడిపి అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, ఆవుల వాసు పూండ్ల అచ్యుత్ రెడ్డి, టిడిపి యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.









### చంద్రబాబు రైతు బాంధవుడు :



ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడమే కాకుండా వాటి నిర్వహణ కూడా వీపీఆర్ ఫౌండేషనే చూస్తుందన్నారు. 2017లో ఉదయగిరిలో ప్రారంభించిన వాటర్ ప్లాంట్ నేటికీ కొనసాగుతుందన్నారు. మానవ సేవే మాధవ సేవ అన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన క్యాన్సర్ స్క్రీనింగ్, ట్రై సైకిళ్ళ పంపిణి తదితర సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఎన్నికల సందర్భంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇళ్ల వద్దకే చేరుస్తామన్న హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆచరణలో అమలు చూపించారన్నారు. గత ఐదేళ్లుగా అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్ది సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోతున్నారన్నారు. గతమెన్నడూ లేని విధంగా వరికి గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా ధాన్య సేకరణ చేసిన 24 గంటలలో హమాలీ చార్జీలతో రైతుల ఖాతాలలో వేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతు సోదరులకు అండగా నిలుస్తున్న సిఎం చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

వేమిరెడ్డి దంపతుల సేవా దృక్పధాన్ని ఎమ్మెల్సీ, టిడిపి అధ్యక్షులు బీదా రవిచంద్ర అభినందించారు. వీపీఆర్ ఫౌండేషన్ పేదల పాలిట పెన్నిధిగా ఎమ్మెల్సీ రవిచంద్ర అభివర్ణించారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల ప్రజా ప్రతినిధులుగా ప్రజలతో మమేకమై చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. వేమిరెడ్డి దంపతుల సారథ్యంలో నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గం, కోవూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

# పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలకు స్వస్తి

## ఒక మంచి మార్పుకు నాంది పలికిన సీఎం చంద్రబాబు : రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కాకుపల్లి గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జనవరి 2వ తేదీ నుండి జనవరి 9వ తేదీ వరకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికి 4వేల పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఇంకా ఏమైనా చిన్న చిన్న మార్పులు చేర్పులు ఉంటే చేసుకునేందుకు మళ్ళీ అవకాశం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్, నెల్లూరు రూరల్ మండలం తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ సారంగం గున్నయ్య, ఏఎంసీ డైరెక్టర్ శివ కుమార్, కాకుపల్లి గ్రామ సర్పంచ్ కోసూరు సుభాషిణి, టీడీపీ నాయకులు కోసూరు కేశవులు, ఉప్పల ఈశ్వరయ్య, మహేందర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసలురెడ్డి, చెన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, చెన్నారెడ్డి సురేంద్రరెడ్డి, వేడిచెర్ల వెంకటేశ్వర్ల, సుధాకర్ యాదవ్, సనత్‌కుమార్ రెడ్డి, రమణయ్య, రాధయ్య, శీను, సూర్యం, అనిల్, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హసనాపురంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మండల తహసిల్దార్ అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్‌ప్రాస్టక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మండల టీడీపీ కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ మేరకు హసనాపురం, జువ్వలగుంటపల్లి గ్రామాలకు చెందిన రైతులకు ఈ పాస్ పుస్తకాలను అబ్బూరు రమేష్ నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇటీవల చేపట్టిన రీసర్వే ప్రకారం హసనాపురం, కూనలమ్మ పాడు ఈ రెండు రెవెన్యూ గ్రామాలలో రైతులకు వారి భూమి సంబంధించిన 260 పాస్ పుస్తకాలను పంపిణీ చేసినట్లు తహసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. అలాగే ఈ గ్రామాలలో ఇతర రెవెన్యూ సమస్యల గురించి గ్రామస్తులతో తాహసిల్దార్ మాట్లాడారు అయితే గతంలో రీ సర్వే చేసిన సమయంలో కొంతమంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పుల తడకగా ఉన్నాయని సవరణ కోసం వినతి పత్రాలను అందజేశామని తెలిపారు అయితే పట్టాదారు పాసుపుస్తకాలో తమ భూములకు సంబంధించి తప్పులుగానే ఉన్నాయని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. తప్పులుగా ఉన్న వాటిని సవరణల కోసం దరఖాస్తు చేసుకోవాలని వెంటనే సరి చేస్తామని పేర్కొన్నారు రాష్ట్ర డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. రైతులకు మేలు చేకూర్చే ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమని తెలిపారు ఈ మేరకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఆర్‌ఐ మస్తాన్ వీఆర్వో గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార వేదిక 'ప్రజా దర్బార్' : ఎమ్మెల్యే కురుగొండ్ల




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కార వేదిక 'ప్రజా దర్బార్' కార్యక్రమమని వెంక టగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యం లో నిర్వహించారు. ప్రతి శుక్రవారం 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగు తుందని స్పష్టం చేశారు. సైదాపురం మండల పరిషత్ కార్యాలయ సమావేశపు కార్యక్రమంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి అర్జీదారుల నుంచి పెద్దసంఖ్యలో స్పందన వచ్చింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హాజరయ్యారు. ప్రతి అర్జీదారుని సమస్యను స్వయంగా విన్నారు. సమస్యను సంబంధిత అధికారికి బదిలీ చేసి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆ వివరాలను ఆయా అధికారుల 'లాబుక్'లో నమోదు చేసుకోవాలనీ, ఎప్పటిలోగా పరిష్కరిస్తారు? లేకుంటే ఎందుచేత పరిష్కారం కాలేదన్న సమాచారాన్ని సదరు అర్జీదారుని మొబైల్ నంబర్‌కు ఓటిపి రూపంలో తెలియజేయాలని సూచించారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన సుమారు 287 ఫిర్యాదుల్లో అత్యధిక భాగం భూ సమస్య లేననీ, ఇవన్నీ కూడా గత ప్రభుత్వ పాలనలో జరిగిన 'భూ' అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తహశీల్దార్ సుభద్ర, ఎంపీడీవో ఎంవి మోహన్‌రెడ్డి, మండల అధికారులు, టీడీపీ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, ఊటుకూరు అంకయ్య నాయుడు, రమేష్ నాయుడు, కర్ణం శ్రీనివాసులు నాయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వరద బండి వెంకటేశ్వర్ల రెడ్డి, జోగుపల్లి మేకల కృష్ణ నాయుడు, సొసైటీ అధ్యక్షుడు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, రాజశేఖర్ రాజు, కేపీ రాజు, పల్లెటి వెంకటేశ్వర్లు నాయుడు, రాఘవరెడ్డి, దయాకర్ రెడ్డి, జనార్దన్‌రెడ్డి, వరికొండ సురేంద్ర, ఇతరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్‌లు కమిషనర్ పరిశీలన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుద్ధ నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం స్థానిక 41వ డివిజన్ రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్ ప్రాంతంలో అధికారులతో కలిసి పర్యటించారు. రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్ గృహాలు శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడి పడుతున్నాయన్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని కమిషనర్ అపార్ట్మెంట్లోని వివిధ గృహాలను పరిశీలించారు. అపార్ట్మెంట్‌పై ఉన్న తాగునీటి ట్యాంక్, అపార్ట్మెంట్లోని గృహాలకు సంబంధించిన తాగునీటి వసతి, డ్రైన్ కాలవల నిర్వహణ తీరు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈఈ రహంతు జానీ, టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ రఘునాథరావు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రధాన కాలువలను

## నిరంతరం పర్యవేక్షించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 39వ డివిజన్ ప్రాంతంలోని రామిరెడ్డి కాలువను ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ప్రధాన కాలువ ద్వారా మురుగు నీరు ప్రవహించేందుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అన్ని డ్రైను కాలువలలో క్రమం తప్పకుండా పూడికతీత పనులను చేపడుతూ రోడ్లపై వ్యర్థాలు నిల్వ ఉండకుండా సిల్ట్ ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈఈ రహంతు జానీ, టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ రఘునాథరావు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్‌లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు నగర ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ టిపిఆర్ఓ వాసు బాబు, 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# మండల మీట్ మమ



- జెండా అంశాలు చదవడమే మీట్ సారాంశం
- అధికారులను ప్రశ్నించే ప్రజాప్రతినిధులు నిల్
- పలువురు అధికారులు డుమ్మా
- ఆర్ అండ్ బీ వర్సెస్ కో ఆప్షన్
- వినేవారేగాని ప్రశ్నించేవారు కరువు
- మండల మీట్ సమాచారం అడిగితే ఇస్తాం
- ఎంపీడీఓ, సూపరిండెంట్




**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం, చర్చ కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎటువంటి సమాధానాలు, ప్రశ్నలు, చర్చలు లేకుండానే ముగించారు. శుక్రవారం రాపూరు మండల పరిషత్ అధ్యక్షురాలు ప్రసన్న అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం మమ అనిపించింది. మండల సమావేశానికి కూడా పూర్తిస్థాయిలో మండల స్థాయి అధికారులు హాజరుకాక కాకుండా డుమ్మా కొట్టారు. సమావేశంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించాల్సిన ప్రజా ప్రతినిధులు సైతం పూర్తిస్థాయిలో కూడా హాజరు కాకపోవడం విశేషం. సమావేశానికి హాజరైన సర్పంచులు ఏ ఒక్కరు కూడా వారివారి గ్రామాల్లో ఉన్న సమస్యలపై మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పాపాన పోలేదు, నోరు మెదపలేదు. సమావేశానికి వచ్చామా.. సంతకం పెట్టామా.. కూర్చున్నామా.. విన్నామా.. వెళ్ళామా అన్న తంతులోనే శుక్రవారం జరిగిన రాపూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాగింది. సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులలో ఒక్క కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ సయ్యిద్ తప్ప మిగిలిన ఏ ఒక్క ప్రజా ప్రతినిధి కూడా అధికారులు అజెండాలో పొందుపరిచిన అంశాలను వివరిస్తున్నప్పుడు ప్రశ్నించిన పాపాన పోలేదు. కొన్ని శాఖల నుండి అధికారులు కానీ లేక వారి తరఫున కార్యాలయం సిబ్బంది కానీ ఈ సమావేశానికి హాజరకపోవడం విశేషం. హాజరుకాని అధికారులపై ఎటువంటి శాఖా పరమైన చర్యలు తీసుకుంటారో అధికారులే చెప్పాలి. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం వేదికగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల పరిషత్ సభ్య సమావేశానికి డుమ్మా కొడుతున్న అధికారులపై ఖచ్చితంగా శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు జిల్లా ఉన్నత అధికారులను కోరారు. సమావేశంలో ఆర్ అండ్ బీ ఏఈ వర్సెస్ కో-ఆప్షన్ సభ్యులు మధ్య ఆసక్తికరమైన వాదోపవాదాలు జరిగాయి. మండల విద్యాశాఖ మండల, పొదుపు గ్రూపుల, ఇరిగేషన్, వ్యవసాయం, ఆర్ అండ్ బీ, గ్రామీణ మంచినీటి పథకం, పంచాయతీ రాజ్, జాతీయ ఉపాధి హామీ పథకం శాఖల అధికారులతో మాత్రమే పలు సమస్యలపై చర్చ జరిగింది. అధికారులు అజెండాల పేర్కొన్న అంశాలు పరంగా ఒక్కొకటిగా వివరిస్తున్నప్పటికీ కనీసం సమావేశానికి హాజరైన ఏ ఒక్క ప్రజాప్రతినిధి కూడా ప్రశ్నించకపోవడం గమనార్హం. పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠం చదివినట్లు ఆయా శాఖల అధికారులు అజెండాలోని అంశాలను చదువుకుంటూ పోయారే కాని ఎక్కడా కూడా పూర్తిస్థాయిలో చర్చ అనేది జరగలేదు.

## అన్నిటికీ ఒకే ఒక్కడు

మండల సర్వసభ్య సమావేశం జరుగుతున్న నేపథ్యంలో ఒక్కొక్క శాఖ నుండి అధికారులు అజెండాలో పేర్కొన్న అంశాలను సభ దృష్టికి తీసుకొస్తున్న నేపద్యంలో వేదిక ఎదురుగా ఉన్న ఆసీనులైన ప్రజా ప్రతినిధులుగానీ వేదికపైన ఆసీనులైన ప్రజాప్రతినిధులుగానీ అధికారులతో సమస్యలపైన చర్చించిన, ప్రశ్నించిన దాఖలాలు కనిపించలేదు. అయితే మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సయ్యిద్ మాత్రమే అధికారులు వివరిస్తున్న అంశాలపైన ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ కొంతమేరకు సమాధానం రాబడుతూ చర్చ జరిగిందనే విధంగా సమావేశంలో కనిపించింది. సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు ఒకరుకొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రమైన రాపూరు పట్టణంలో ఆధార్ సెంటర్ లేకపోవడంపై మండల కోఆప్షన్ సభ్యుడు తీవ్ర ఆక్షేపణ చేస్తూ వెంటనే ప్రజల సౌకర్యార్థం పట్టణంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అర్హత కలిగిన డిస్టిల్డ్ అసిస్టెంట్ లేకపోవడం వలన రాపూర్ పట్టణంలో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయలేదని ఎంపీడీవో భవాని సమాధానం ఇచ్చారు.

## అడిగితేనే ఇస్తాం మీడియా ప్రతినిధులకు ఎంపీడీఓ, సూపరింటెండ్

సాధారణంగా ప్రతి మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావలసిందిగా ఆయా మండలాల పరిధిలోని ప్రజా ప్రతినిధులందరికీ, అన్ని శాఖల అధికారులకు మీడియా ప్రతినిధులకు ఖచ్చితంగా సమావేశం వివరాలు తెలియపరుస్తున్న అజెండా కాపీని అందించాల్సిన నిబంధన ఉంది. ఆ అంశం అధికారులకు ఇచ్చిన అజెండా కాపీలో కూడా పేర్కొనడం జరిగింది. ఎంపీడీఓ, సూపరింటెండ్ తదితరులను మీడియా ప్రతినిధులు వెళ్లి అజెండా కాపీ ఇవ్వండి అడిగితే మీకు ఇవ్వాల్సిన అవసరం లేదు వాట్సప్‌లో పంపుతాము చూసుకోండి అంటూ సమాధానం చెప్పడం విశేషం. ఈ విషయం మీకు తెలియకుంటే తెలుసుకోండి అని సమాధానం చెప్పడం మరో విశేషం. అజెండా కాపీ మీడియా ప్రతినిధులకు ఇవ్వాల్సిందిగా ఇచ్చిన అజెండా కాపీలోనే ఉంది కానీ మీడియాకి సమాచారం ఇవ్వడంలో పూర్తిగా అధికారులు విఫలమవుతున్నారు, నిర్లక్ష్యం చేస్తున్నారని దానికి రాపూరు మండల సర్వసభ్య సమావేశం దర్శనం. ఒకానొక దశలో ఎంపీడీవో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. 32 మంది మీడియా వాళ్ళు ఉంటే వాళ్ళందరికీ అజెండా కాపీలు ఎక్కడినుంచి తీసుకురావాలి? ఎలా ఇవ్వాలి? అంటూ సమాధానం చెప్పడం అనేది అర్థం కాని ప్రశ్న. సమాచారం వాట్సప్‌లు పెడతాం మీరు చూసుకొని రండి అని ఖరాకండిగా ఎంపీడీవో, సూపరింటెండ్ తదితరులు చెప్పారు.

# ర్యాలీ బహిరంగ సభకు బయలుదేరిన వాహనాలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సిఐటియు నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ మన్సూర్ భవనం నుంచి విశాఖపట్నంలో జరుగుతున్న మహాసభల సందరరేగా జనవరి 4వ తేదీ భారీ ర్యాలీ బహిరంగ సభ జరుగుతుంది. ఈ బహిరంగ సభకు ట్రావెల్ బస్సు ఒకటి, టెంపో ఒకటి వాహనాలకు మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.సుధాకర్, కె.పెంచల నరసయ్య మాట్లాడుతూ.. విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు జరుగుతున్నాయి. ఆ సందర్భంగా జనవరి 4వ తేదీ విశాఖ మహానగరంలో భారీ ర్యాలీ బహిరంగ సభ జరుగుతుంది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు కోడ్స్ చేయడం జరిగింది. ఈ నాలుగు కోడ్స్ యాజమాన్లకు కార్పోటు శక్తులకు అనుకూలంగా ఉన్నాయి. సమ్మె చేసే హక్కు, పనిగంటల హక్కు, ప్రమాదంలో పడ్డాయి. ఈ నేపథ్యంలో జరిగే అఖిలభారత మహాసభలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. సిఐటియు నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ మహాసభలు జయప్రదం చేయాలని మహాసభలు కరపత్రాలు పోస్టర్లు స్టిక్కర్లు విస్తృతంగా అంటించడం విడుదల చేయడం




శ్రామిక ఉత్సవాల పేరుతో కళారూపాలు ప్రదర్శించాము. శ్రామిక వాడల్లో గ్రూప్ మీటింగ్లు పెట్టి మహాసభల ప్రాధాన్యతను తెలియజేయడం జరిగింది. శుక్రవారం నాడు బహిరంగ సభకి ట్రావెల్ బస్సు ఒకటి టెంపో బస్సు ఒకటి బయలుదేరినవి ఇప్పటికే కొంతమంది కార్మికులు ట్రైన్లు రిజర్వేషన్ చేసుకోవడం కార్లు ఇన్నోవాల్లో బయలుదేరుతున్నారు. ఈ మహాసభల సందరరేగా జరిగే ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది.

## తెలుగు గంగ ఉద్యోగులకు పదోన్నతులు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** సుదీర్ఘకాలంగా తెలుగుగంగ ప్రాజెక్ట్ నెల్లూరు వలయ పరిధిలో అపరిస్కృతంగా ఉన్న పదోన్నతుల సమస్యను అధికారులు పరిష్కరించారు. ఇందులో బాగంగా ఐదు మంది జూనియర్ సహాయకులకు సీనియర్ సహాయకులుగా పదోన్నతులు కల్పించారు. తెలుగుగంగ ప్రాజెక్ట్ పరిధిలో జూనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న తోట మల్లిఖార్జున రావు, మద్దులూరు వాణి, చాగం రమణమ్మ, ప్రమీల, తోట నాగయ్యలకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తూ పర్యవేక్షక ఇంజనీర్ జీకే సుబ్రహ్మణ్యేశ్వర రావు ఉత్తర్వులను అందజేశారు. సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు పొందిన వీరు తెలుగుగంగ ఎస్ఈ సుబ్రహ్మణ్యేశ్వర రావును శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతలు పొందిన సీనియర్ సహాయకులకు పొదలకూరు, పులికల్లు, కుల్లూరు, గూడూరు, నెల్లూరులోని తెలుగుగంగ కార్యాలయాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారు.

## యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం పురస్కరించుకొని యుటిఎఫ్ మండల శాఖ ఉపాధ్యాయుల బృందం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవోలు కొండయ్య, రమణయ్యలను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి యుటిఎఫ్ క్యాలెండర్ ప్యాకెట్ బుక్, ఉపాధ్యాయ మార్గదర్శి డైరీని వారిచే ఆవిష్కరించారు. అలాగే నూతనంగా ఎన్నికైన యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు పి.మనోహర్, ప్రధాన కార్యదర్శి వివి సుబ్రహ్మణ్యం అసోసియేట్ అధ్యక్షులు చలపతిరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ అబ్దుల్ ఎంఈఓలతో ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు నాగార్జున, కరీముల్లా, ఎల్వి నారాయణ, ప్రసాద్, వెంకటేశ్వర్లు మండల బాధ్యులు చంద్రమౌళి, దామోదర్, వెంకటేశ్వర్లు, కృష్ణకుమారి, సత్యనారాయణ రాజేంద్ర ,హరీష్, బాలకృష్ణ, శ్రీహరి, గోపి, షరీఫ్, ప్రభాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని తూర్పు చెన్నంపల్లి గ్రామంలో శనివారం రైతులకు రాజముద్రతో కూడినటువంటి పాస్ పుస్తకాలను అందజేస్తామని తహసిల్దార్ హేమంత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వంలో రీ సర్వే చేసిన సమయంలో196 పాస్ పుస్తకాలు వచ్చాయని వాటిని అందజేస్తామని రైతులంతా అందుబాటులో ఉండి పుస్తకాలను తీసుకోవాలని ఆయన సూచించారు.

# గురుతరబాధ్యతతో విజయవంతంగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయిని

- ఉద్యోగ విరమణ గావించిన మణి
- ప్రశంశల వర్షం, సన్మానాల హర్షం
- సేవలు ప్రశంశనీయం, స్ఫూర్తిదాయకం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గురుతర బాధ్యతను గుర్తిరిగి అత్యంత అంకిత భావంతో విధులు నిర్వహించిన ఉపాధ్యాయిని పాపిశెట్టి మణి విజయ వంతంగా తన ఉపాధ్యాయవృత్తిని కొనసాగించి ఉద్యోగవిరమణ గావించారని పలువురు వక్తలు ప్రశంశలఝల్లులు కురిపించి సన్మానాలతో హోరెత్తించారు. ఆత్మకూరుకు చెందిన ఉపాధ్యాయిని పాపిశెట్టి మణి మండలంలోని కరటంపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయినిగా పనిచేస్తూ డిసెంబర్ 31వ తేదీన ఉద్యోగవిరమణ గావించారు. శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఇ.మాలకొండరావు అధ్యక్షతన, ఉపాధ్యాయుడు మోహన్‌రావు మణికి ఆత్మీయసన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు ఆమె నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, బోధనాపటిమ, అత్యంత చిత్తశుద్ధితో విధులు నిర్వహించడం, అంకితభావంతో బోధనగావించడం, సమయ పాలన సక్రమంగా పాటించడం గురించి వివరిస్తూ కొనియాడి ఆమె సేవలను ప్రశంశించారు. ఈపాఠశాలకు కోట్లాది రూపాయలతో మౌలిక వసతులు, విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న మాజీ ఉపమండలాధ్యక్షుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి మెంబర్, పాఠశాల అభివృద్ధి ప్రదాత, సమాజంలో వికలాంగులు తదితర వర్గాలకు ఉపకరణాలు, మౌలిక వసతులు అందించి సామాజికసేవారత్నగా పేరుగాంచిన గార్లపాటి వేణు గోపాల్‌నాయుడు ప్రసంగిస్తూ ఎంతో లౌక్యంగా వ్యవహరిస్తూ విద్యార్థులకు నాణ్యమైన ఉత్తమ విద్య అందించి ఎందరికో ఉన్నతశిఖరాలు, ఉజ్వల భవిష్యత్తు కల్పించిన ఉపాధ్యాయిని మణి అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు మాలకొండరావు, మాజీ సర్పంచ్ పఠాన్ సాబ్జాన్‌ఖాన్, ఉదయగిరి ఎంయివో తోట శ్రీనివాసులు, రిటైర్డ్ ఎంపిడివో, మణి భర్త పసుపులేటి రమేష్‌మోహన్‌బాబు, ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్, సూర్యదినపత్రిక డివిజన్ ఇన్‌చార్జ్ శ్రీరామానాట్య మండలి అధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య, ఆపస్ జిల్లా ప్రధానకార్యదర్శి పట్నం అనీల్‌కుమార్, ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సోమవరపు భాస్కర్‌రెడ్డి, ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి, యుటిఎఫ్ జిల్లా నాయకులు హెచ్.హరికృష్ణ, ఎం.గంగాధరం, బిటిఏ నాయకుడు డాక్టర్ ప్రసాద్, మణి కుటుంబసభ్యులు సోమా భానుకృష్ణచైతన్య, డాక్టర్ ప్రశాంత్, మౌర్యతేజ, డాక్టర్ ప్రవల్లిక, పలువురు ఉపాధ్యాయులు ప్రసంగించారు. ఉపాధ్యాయినిగా మణి అత్యంత క్రమశిక్షణగా వ్యవహరించేవారని, అంకితభావంతో విధులు నిర్వహించారని, ఆమె అందించిన సేవలు అమోఘమని, ఆమె బోధనలో అత్యంత మేటి, విధుల నిర్వహణలో ఘనాపాటి అని వారంతా కొనియాడారు. ఇంటా, బయటా ఆమె విజయవంతమైందని వారంతా పేర్కొన్నారు. ఉన్నత విద్యల మణిహారంగా వారు అభివర్ణించారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, అతిథులుగా హాజరైన ప్రతినిధులు, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల నాయకులు, బంధుమిత్రులు శాలువాలు, పుష్పగుచ్ఛాలు, పూలమాలలు, స్వీట్లు, చీరలు, ఇతర జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు ఎం.వెంకటేశ్వర్లు, వి.పద్మమ్మ, బి.విజయశ్రీ, అంకయ్య, ఎం.సత్యవతి, శైలజ, మురళీకృష్ణ, మధురవాణి, మాధవి, అనిత, ప్రసాద్, మోహన్‌రావు, ఫాతిమా, పెంచలయ్య, రాధ, కె.పెంచలయ్య, పిడి మాల కొండయ్య, బాబూరావు, సిబ్బంది సప్తగిరి ప్రసాద్, నాయబ్, రవికుమార్, రాజ్యలక్ష్మి, రాజేశ్వరి, సిఆర్‌పి మురళీ గతంలో ఇదే పాఠశాలలో పనిచేసిన పెంచలరెడ్డి, ప్రతాప్‌చక్రవర్తి, రజనీప్రియ, నూర్జహాన్‌బేగమ్, హరికృష్ణ, శివ రామిరెడ్డి, సుబ్బారెడ్డి, తిరుమల, శ్రావణి, షమీమ్, మనోజ, రమణబాబు, మణికుమార్, పలువురు గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో బీద మార్క్ రాజకీయం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో జరుగుతున్న అంతర్గత విభేదాలు రాను రాను పీక్ స్టేజికి చేరనున్నట్లు సమాచారం కావలి నియోజకవర్గంలో దగదర్తి మండలం తెలుగుదేశం పార్టీ ఆగ్రో చైర్మన్ మాలేపాటి మరణం తర్వాత కావలి రాజకీయాలలో పెను మార్పులు సంభవించడం రాష్ట్ర ప్రజలకు తెలిసిన విషయమే. అయితే కావలి నియోజకవర్గంలో రోజురోజుకీ అంతర్గత విభేదాలు పెరిగిపోయి, పార్టీలో ఐక్యత లేకుండా ఒకరికి ఒకరు ఒద్దిక లేకుండా ఎవరికి వారే యమునా తీరం లాగా జరుగుతుంది. కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ లో కష్ట పడి పని చేసిన కార్యకర్తలకు సేవ పథకాలు ఇవ్వడంలో కూడా తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకి, నాయకులకి కొంత అసంతృప్తిని ఇచ్చింది. ఈ తరుణంలో జిల్లా అధ్యక్ష పదవి బీద రవిచంద్రకి అధిష్టానం ఇవ్వడంతో బీద అనుచరులు అభిమానుల్లో కావలి నియోజకవర్గంలో ఆనందానికి అవధులు లేకుండా పోయినాయి. అయితే నూతన సంవత్సరములు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కలసి నియోజకవర్గం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కొందరు కేక్ కట్ చేపించడం కొందరు స్వీట్స్ తినిపించడం కొందరు శాలువాతో సత్కరించి అభినందనలు తెలపడం జరిగింది. మొన్నటిదాకా వ్యతిరేకత పవనాలు వీస్తున్నప్పటికీ ఈ నూతన సంవత్సరంలో ఇది నూతన సంవత్సరం వరకేనా అని లేక కొనసాగుతాయా.. అనే అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఈ తరుణంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, కావలి నియోజకవర్గ పరిధిలో ఉన్న డిఎస్పి ర్యాంకు దగ్గర నుంచి ఎస్ఐ స్థాయి పోలీస్ శాఖ సంబంధించిన వారు బీద రవిచంద్రను కలవడం వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం కొత్తగా ఉందంటున్నారు. కావలి నియోజకవర్గం మేధావులు విశ్లేషకులు గతంలో ఎన్నడూ ఈ పరిస్థితి లేదని మరి ఇప్పుడు ఇటువంటి పరిస్థితులు కావలి నియోజకవర్గానికి ఎందుకు వచ్చాయి. అనేది మిలియన్ డాలర్ ప్రశ్న. ఏది ఏమైనప్పటికీ కూడా కావలి నియోజకవర్గంలో రాజకీయాల్లో పెను మార్పులు రావొచ్చని, రాబోవు మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మరి ఎలా ఉండబోతుందో అని కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు, ప్రజా సంఘాలు, తమలో తాము చర్చించుకోవడం విశేషం.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాలలో ప్రభుత్వం తొలివిడతగా మండలంలోని నాలుగు పంచాయితీలకు సంబంధించిన రైతులకు పట్టాదారు పుస్తకాలను ప్రభుత్వం అందజేసిందని తహసిల్దార్ ఎస్కే హమీద్ తెలిపారు. మండలంలోని బుక్కాపురం గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించి రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎల్‌పిఎంతో క్యూఆర్ కోడ్ ముద్రించిందన్నారు. పాస్‌బుక్ స్కాన్ చేసి ఆధార్ నెంబరు ఎంటర్ చేసి భూమి వివరాలు పొందవచ్చునన్నారు. పాసు బుక్‌లో ఎలాంటి తప్పులు లేకుండా పాసుబుక్ లను తయారు చేయడం జరిగిందన్నారు. ఈ కొత్త పాస్ పుస్తకాల్లో రాష్ట్ర రాజముద్రతో ఇవ్వబడింది అన్నారు. మండల పరిధిలో జనార్ధనపురం నంది గుంట ఏ కిస్తీపురం బుక్కాపురం తమితపాడు నల్లగొండ్ల గ్రామాలలో రీ సర్వే పూర్తయిందన్నారు. కాగా తొలి విడత జనార్ధనపురం 342 నందిగుంట 440 బుక్కాపురం 442 ఏ కిస్తీపురం 367 పాస్ పుస్తకాలు వచ్చాయన్నారు. ఆయా గ్రామాలలో గ్రామసభ నిర్వహించి పాసు పుస్తకాలను అందించి వారి వద్ద నుండి వేలిముద్ర తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఇమ్రాన్, వీఆర్వో మీరావలి, వీఆర్వో రవితేజ సర్వేయర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతానియమాలు పాటించాలి

### ▶▶ సురక్షిత ప్రయాణం సాగించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వాహనాల డ్రైవర్లు రోడ్డుభద్రతా నియమాలను తప్పకుండా పాటించాలని, సురక్షిత ప్రయాణాలు సాగించాలని ఆత్మకూరు సీఐ జి.గంగాధర్ కోరారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆర్టీసీ డిపోమేనేజర్ ఎం.శివ కేష్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈసదస్సులో సిఐ గంగాధర్ ప్రసంగిస్తూ వాహనాలను కండిషన్‌లో ఉంచుకోవాలని, రోడ్డు పరిస్థితికనుగుణంగా వాహనాలను నడపాలని, డ్రైవర్లు మానసిక ప్రశాంతతతో వాహనాలు నడపాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ.. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని ఆయన సూచించారు. డ్రైవింగ్ పట్ల నిర్లక్ష్యం చేస్తే కుటుంబ సభ్యులు, ప్రయాణీకులు సురక్షితంగా గమ్యం చేరబోరని, ఈవిషయాన్ని మదిలో పిలుపుకోవాలని, మితిమీరిన వేగం అనర్ధదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో హిందూసమ్మేళనం రేపే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఈనెల4వతేదీన హిందూసమ్మేళనాన్ని పెద్దఎత్తున నిర్వహించనున్నారు. ఈమేరకు విస్తృత ప్రచారం గావిస్తున్నారు. 4వతేదీ సాయంత్రం 3గంటలకు స్థానిక ఏఎస్‌ఆర్ డిగ్రీకాలేజి ఆవరణలో ఈ సమ్మేళనం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రధానవక్తగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత సహశారీరక్‌ప్రముఖ్ వోలేటి రవి పాల్గొంటారని వారు పేర్కొన్నారు. భారతదేశానికి ఆత్మప్రాణం, హిందూధర్మం, హిందూసంస్కృతి, హిందూసమాజం అలాంటి హిందూ సమాజంను చైనత్యవంతంచేసి సమైక్యపరిచి మనదేశాన్ని విశ్వగురువుగా నిర్మాణం చేయాలన్న లక్ష్యంతో రాష్ట్రయస్వయంసేవక్‌సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) 1925లో ప్రారంభమైందని వారు తెలిపారు. సంఘ ప్రయణంలో 100సంవత్సరాల నిరంతర కృషిని,మన సఫలకార్యాన్ని ఒక సారి సింహావలోకనం చేసుకుంటూ భవిష్యత్తు సాధనామార్గాన్ని దర్శిస్తూ ఈమహత్కార్యంలో హిందూబంధువులందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూసమ్మేళనం ఏర్పాటు చేయడమైనదన్నారు. కాబట్టి సమస్త హిందువులు ఈకార్యక్రమంలో కుటుంబసమేతంగా పాల్గొని హిందూ ఐక్యతను చాటాలని కోరుతూ ఆహ్వానిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈమేరకు ఏర్పాట్లు గావిస్తూ అందరికి ప్రచారం చేసేలా కరపత్రాలను విరివిగా పంపిణీ చేస్తున్నారు.

## తహసిల్దార్‌కు శుభాకాంక్షలు : జనసేన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వింజమూరు మండల జనసేన పార్టీ నాయకులు శుక్రవారం స్థానిక తహసిల్దార్ ఎస్కే హమీద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో ఉండే ప్రజలకు మేలైన సేవలు అందించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు గవ్వల వెంకీ, ఇమ్రాన్, వేణు, శేఖర్ తదితరులు ఉన్నారు.

# కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు కృషి చేయండి

- ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్
- బీపీఎస్‌పై అవగాహన కల్పించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా కమాండ్ కంట్రోల్ సెంటర్లో టౌన్ ప్లానింగ్ సిబ్బందితో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. మంత్రి డాక్టర్ పి.నారాయణ ఆలోచనల మేరకు పట్టణ ప్రణాళిక విభాగంలో భవన నిర్మాణ అనుమతులను సరళీకృతం చేశారని, అనుమతుల మేరకే భవన నిర్మాణాలు జరిగేలా నిరంతరం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు ప్రతి ఒక్క టౌన్ ప్లానింగ్ విభాగం అధికారి, సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శి కృషి చేయాలని సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్ పథకాల అమలుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని, ఆయా పథకాల గురించి విస్తృతస్థాయిలో ప్రజలకు అవగాహన, ప్రచారం కల్పించాలని సూచించారు. విధుల నిర్వహణలో ప్రతి ఒక్కరు నిబద్ధత పాటించి టౌన్ ప్లానింగ్ విభాగం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మేయర్ సూచించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ.. బీపీఎస్ పథకంపై అర్హులైన భవన యజమానులందరికీ సచివాలయాల వారీగా వార్డు ప్లానింగ్ కార్యదర్శి అవగాహన కల్పించి పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బీపీఎస్ పథకానికి అర్హత ఉండి కూడా పథకాన్ని ఇప్పటివరకు సద్వినియోగం చేసుకోని భవన యజమానులను గుర్తించి నగరపాలక సంస్థ పరిధిలోని భవనాలకు బీపీఎస్ నోటీసులను జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. ప్లానింగ్ కార్యదర్శుల లాగిన్లలో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ పాటర్న్ పరిశీలించి వెంటనే తదుపరి అనుమతుల కొరకు అధికారులకు పంపవలసిందిగా ఆదేశించారు. ఈ వారంలోపు జరిగిన ఎల్‌ఆర్‌ఎస్ పాటర్న్ గురించి ఏసీపీ, కార్యదర్శి వారీగా సమీక్షించారు. అలాగే సచివాలయ పరిధిలోని అడ్వర్టైజ్మెంట్ పన్నులు, టెంపరరీ ఎంక్రోచ్మెంట్ పన్నులు గుర్తించి వెంటనే సంబంధిత అధికారులకు నివేదికను అందించవలసిందిగా ఆదేశించారు. ఓపెన్ ఫోరం ద్వారా అందుకున్న 12 వినతులలో 8 విజ్ఞప్తులకు బీపీఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ సూచించారు. మరో 4 వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సిటీ ప్లానర్ రఘునాథరావు, టీపీఆర్ఓ వాసుబాబు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, సూపరిండెంట్ ప్రవీణ్ కుమార్, టీపీబీవోలు, ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారికి రాహుకాల ఉద్యావన పూజ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలోనున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం విశేషంగా రాహుకాల ఉద్యావన పూజలో శ్రీ అమ్మవారికి చీర జాకెట్టు, 108 నిమ్మ కాయల మాలలు సమర్పించారు. రాహుకాల దీపాలుచేసిన శ్రీ అమ్మవారిని దర్శించుకొన్నారు. ప్రతి శుక్రవారం భక్తుల విరాళాల ద్వారా దేవస్థానం తరవున అన్నదాన కార్యక్రమం బయో మెట్రిక్ విధానం ద్వారా నిర్వహించుట జరుగుతుంది. సుమారు రెండు వేల మందికి పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు ఇచ్చు విరాళాలు ద్వారా అన్నదానం నిర్వహిస్తున్నారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు విరాళాలు ఇవ్వవలసిందిగా ఆలయ కార్యనిర్వ హణాధికారి కోరారు. సాయంత్రం వేదపారాయణం, సంధ్యామేళం రాత్రి కుంభ హారతులు, వల్లకీ సేవ జరిగాయని సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, దేవస్థాన చైర్మన్, ధర్మకర్తల మండలి వారు తెలిపారు.



# వీపీఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

**వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తిన : టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు**



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ముంగల దొరువులో శుక్రవారం వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్సీ బీ.దారవిచంద్ర సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డిముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వీరి ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ట్యాంకు ప్రారంభించారు. రైతాంగానికి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీవేమిరెడ్డి ప్రభాకర్ విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 170కి పైగా మినరల్ వాటర్ ప్లాంట్‌లు ప్రారంభించి వాటి బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. వికలాంగులకు ట్రై సైకిళ్లు విపిఆర్ నేత్రాలయ ద్వారా ఉచిత కంటి ఆపరేషన్లు అందుకు కావలసిన వసతులు సమకూరుస్తున్నారని తెలిపారు. ప్రధానంగా జిల్లాల పునర్విభజన సమయంలో తాను రూపొందించిన ప్రతిపాదనలను అందులో ముఖ్యంగా కండలేరు నెల్లూరు జిల్లాలోని ఉండేవిధంగా చూడడంలో ముఖ్యమంత్రిని ఒప్పించిన ఘనత విపిఆర్ దే అన్నారు. గూడూరు నెల్లూరు జిల్లాలో కలపడం అత్యంత కీలకమైన శ్రీ సిటీ ఉండడం లో వేమిరెడ్డి పాత్ర అభినందనీయమన్నారు. ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న స్మశాన సమస్య పరిష్కారం కుదిరిందన్నారు. నెల్లూరు జిల్లా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నాయకులు కేవలం పదవులకే కాకుండా సేవాభావంతో ప్రజలకు దగ్గర కావాలన్నారు. తాను ఆ విధంగా పనిచేస్తున్నానన్నారు. వైకాపా నుంచి టిడిపిలోకి రావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. టిడిపిలో క్రమశిక్షణ గల నిజాయితీగల నేతలు ఉండడం జిల్లాకు గర్వకారణమన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కూడా వాటర్ ప్లాంట్లు పెట్టినట్లు తెలిపారు. స్థానిక సర్పంచ్ చిట్టేటి కవితను ఎంపీ ప్రత్యేకంగా ప్రశంసించారు.బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలోరాష్ట్ర టిడిపి కార్యదర్శిబొమ్మి సురేంద్ర మండల పార్టీ అధ్యక్షులుకొణతం రఘు బాబు ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర విజయ డైరీ డైరెక్టర్ చినబాబు రెడ్డి, స్థానిక టిడిపి నేతమొగిలిగుంట పోతన తోటపల్లి గూడూరు సహకార బ్యాంక్ అధ్యక్షులు ఎస్ సురేష్ రెడ్డిజనసేన పార్టీ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు బిజెపి అధ్యక్షులు అనిల్ స్థానిక టిడిపి బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథుని హుండీ లెక్కింపు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం నందు శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఆగస్టు 22వ తేదీ 2025 నుండి జనవరి 2వ తేదీ 2026 వరకు, 132 రోజులకు పర్మినెంట్ హుండీలలో రూ.17,72,980/–లు, డిసెంబర్ 30వ తేదీ వైకుంట ఏకాదశి సందర్భంగా, 1వ తేదీ 2026న ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన హుండీలలో భక్తులు వేసిన కానుకలు రూ.9,52,792/–లు, మొత్తం రూ.27,25,772/–లు భక్తుల ద్వారా వచ్చాయి. ఈ హుండీ లెక్కింపుకు పర్యవేక్షణాదికారిగా జే.శ్రీనివాసరావు, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసరు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, సంతపేట పోలీస్ సిబ్బంది, స్టేట్ బ్యాంఫ్ ఆఫ్ ఇండియా, రిటైర్డ్ సిబ్బంది, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, ఎంఎంబి బ్రాంచ్ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది ఇంకా భక్తులు వారి సమక్షంలో ఈ లెక్కింపు నిర్వహించారు.

## గోదా అమ్మవారికి పుష్ప క్షేత్రోత్సవం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పెంచలకోన క్షేత్రంలో ధనుర్మాసం నేపథ్యంలో నూతన సంవత్సరంలో తొలి శుక్రవారం సందరరేగా గోదాఅమ్మ వారికి ప్రత్యేక పుష్పాలతో క్షేత్రోత్సవం కనుల పండువగా చేపట్టారని, ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్చారణలతో మంగళవాయిద్య నడుమ అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని దేవస్థానం ఉపకమీషనర్ అండ్ కార్యనిర్వ హణాధికారి పొరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పెంచల కోనలోని పెనుశిల క్షేత్రానికి చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల ఏర్పాటు మంచినీరు సరఫరా, అన్నదానం తదితరులు కార్యక్రమాలు ఉప కమిషనర్ కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో నిర్వహించారు.

## జాతీయ రహదారి భద్రతామాసంపై అవగాహన



**రాపూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 1వ తేదీ నుండి 31 వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసం కార్యక్రమాన్ని డిపో గ్యారేజ్ ఆవరణంలో మేనేజర్ వై.అనీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాపూరు ఎస్ఐ ఎం.వెంకట రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బందికి సూచనలు, సలహాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. శిక్షణతో భద్రత సాంకేతికత ద్వారా పరివర్తన అనే అంశంపై కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి డ్రైవింగ్ చేయు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 50 మంది పీటీడీ సిబ్బంది పాల్గొన్నారని డిఎం అనిల్ కుమార్ తెలిపారు.